






# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 2 | జూన్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com


# ధాన్యం ఫుల్..

# దిగుమతి నిల్

## మందకొండిగా ధాన్యం దిగుమతి

### రోజుల తరబడి లారీ డ్రైవర్ల పడి గాపులు

నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామ రెవెన్యూ శివార్ లొ గల ప్రగతినగర్ రఘురాం మిల్లు వద్ద సూర్యాపేట జనగామ జాతీయ రహదారి వెంట వందల లారీలు ధాన్యం దిగుమతలు జరగక లారీ డ్రైవర్లు రోజుల తరబడి పడిగాపులు కస్తున్నారు.వారం రోజులుగా కనీసం ఇంటికి వెళ్లకుండా ధాన్యం లారీల వద్దనే ఉంటూ భగభగమంటున్న ఎండల తాకిడికి తట్టుకోలేకపోతున్నామని అన్నారు.



నాగారం,జూన్ 01,మనం న్యూస్ : హమాలీ కొరత వలన దిగుమతి ఆలస్యం అవుతుంది.హమాలీ కూలీలను పెంచుకొని దిగుమతి వేగవంతం చేయాలనీ అధికారులు సూచించినప్పటికి మిల్లు యాజమాన్యం పట్టించుకోకపోవడంతో దిగుమతులు ఆలస్యం అవుతున్నాయి.దీనితో లారీ డ్రైవర్లకు కష్టాలు తప్పడం లేదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం,సివిల్ సప్లై అధికారులు చొరవ తీసుకొని దిగుమతులు తొందరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు వాపోతున్నారు.

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసేందుకే

# ఇందిరమ్మ ఇల్లు

### ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎమ్మెల్యే బాలూనాయక్**



నల్లగొండ– జూన్ 1 (మనం ప్రతినిధి) : పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. సోమవారం ఆయన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ

- మిగతా 2లో..



# కాంగ్రెస్ హయాంలో

# ప్రతి పేదవాడికి ఇల్లు

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

చిలుకూరు, జూన్ 1 (మనం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో అర్హులందికి ఇందిర్మ ఇళ్లు మంజురు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్లెగూడెం గ్రామంలో ప్రభుత్వం మంజురు చేసిన ఇందిరమ్మ ఇళ్లను ఆమే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విడతల వారిగా నేటి వరకు ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజురు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలతో సంబందం లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, సర్పంచ్ గొర్రె సమత, మండల పార్టీ అధ్యక్ష, .ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధిజూన్ 1 (మనం న్యూస్) : వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 89 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 46, జిల్లా గ్రామీణాభివృద్ధి 8, డివిజనల్ పంచాయతీ 5, మున్సిపాలిటీ 4, పి డి హౌసింగ్ 3, సివిల్ సప్లై 2, మైనింగ్2, సర్వే ల్యాండ్ 2, జిల్లా పరిషత్ 2, ఇరిగేషన్ 2, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్ పర్యవర్ధక, యస్ సి కార్పొరేషన్, శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్, ఎంప్లాయిమెంట్, మత్స్య, చేనేత, అగ్రికల్చర్, విద్య, లీగల్ సెల్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో**

**కేక్ కట్ చేసి ప్రజలకు బట్టర్ మిల్క్, అరటిపండ్లు పంపిణీ**

తుంగతుర్తి: జూన్ 1, ( మనం న్యూస్) : మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మెయిన్ రోడ్డుపై బాణాసంచాలు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. అనంతరం ప్రజలకు బట్టర్ మిల్క్, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు దొనకొండ విష్ణువర్ధన్, దాచేపల్లి సతీష్, మల్లెపాక చంటి, పూసపెల్లి దీపక్, చెర్విరాల రాములు, బొబ్బిలి లింగరాజు, నకిరేకంటి అయోధ్య, కాసర్ల చంద్రు, కాసర్ల రాములు, పేర్ల నరేష్, వర్దెల్లి గణేష్, చింతకుంట్ల లోకేష్, రమేష్, సైదులు, యాదగిరి, రాంబాబు, రాజు, నవీన్, చందు, బబ్లు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



పాలక వీడు జూన్ 01 (మనం న్యూస్) : సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారుల కొత్త ఇళ్లను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని ఎంపీడీఓ లక్ష్మి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాన పహాడ్ గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత కిరణ్, పాలకీడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించిన కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో తమ కుటుంబాలకు శాశ్వత నివాసం లభించిందని వారు పేర్కొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇల్లు

మొదటి పేజీ తరువాయి

మండలం, శక్కు తండా గ్రామంలో నిర్మించిన 6 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో బ్యాండు వాయిద్యాలు, పూల వర్షం, హారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ తండాలోనూ గుడిసెలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని తండాలను గుడిసెలు లేని తండాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం, తదితర మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. అనంతరం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూసేకరణ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురోగతి లేని దరఖాస్తులు, ప్రతిపాదనలను తొలగించి అర్హులైన కొత్త లబ్ధిదారుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ, తహసిల్దార్ సంజీవ్ కుమార్ , ఎంపీడీవో డానియల్, గ్రామ సర్పంచ్ మోహనలాల్, రామ్ సింగ్ , పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ,గ్రామస్తులు, ప్రజాప్రతిని పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్, యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మల్లారెడ్డి





తుంగతుర్తి : జూన్ 1 ,(మనం న్యూస్) : ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్, కమిటీ తుంగతుర్తి డివిజన్( నియోజకవర్గం స్థాయి) అధ్యక్షుడిగా ఎలిపెద్ది మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సాయంత్రం తుంగతుర్తి మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జరిగిన ఆ కమిటీ సమావేశానికి తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం( అర్వపల్లి) నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి మండలాలలోని ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్, వ్యాపారులు హాజరయ్యారు. తుంగతుర్తి డివిజన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలిపెద్ది మల్లారెడ్డి( మద్దిరాల) ఈయన మద్దిరాల మండల అధ్యక్షుడిగా నియోజకవర్గ సభ్యులుగా కొనసాగు తున్నాడు. అలాగే గౌరవ అధ్యక్షులుగా గూండా ఈశ్వరయ్య (తిరుమలగిరి) పూసపెల్లి యాదగిరి( తుంగతుర్తి) ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి వీరసోములు (జాజిరెడ్డిగూడెం) కోశాధికారిగా బుర్ర శంకర్ (నాగారం) ఉపాధ్యక్షులుగా బొల్లం సైదులు( తుంగతుర్తి) సోమ వెంకన్న (తిరుమలగిరి) గుగులోతు కృష్ణ (నూతనకల్) ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండేళ్ల కాలం పాటు పదవిలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నూతన డివిజన్ అధ్యక్షులు ఎలిపెద్ది మల్లారెడ్డి మాట్లాడుతూ డీలర్ల సమస్యలు పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రైతండానికి నాణ్యమైన ఎరువులు మందులు విత్తనాలు అందిస్తూ వారి మన్నలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట జూన్ 01 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పటేల్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కర్ మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మీ లు శాలువాతో సత్కరించి రమేష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**మేడి విజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు**



నల్లగొండ –జూన్ 1( మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మేడి విజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు సహచర తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమాభివందనాలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రజలు ఉద్యమకారులు ఎన్నో ఇబ్బందులను అవమానాలను ఎదుర్కొని ఆర్థికంగా మానసికంగా వయసు రిత్యా ఎంతో నష్టపోయి తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికి ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు ఉద్యమకారులు అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల జీవితాలు వారి ఆర్థిక నేపథ్యం నేటికీ ఏమాత్రం మారలేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలో ఉన్నా రాజకీయ నాయకులు వందల వేల కోట్లు సంపాదించుకొని ఫామ్ హౌస్ లు నిర్మించుకున్నారని ఉద్యమకారులను గాలికి వదిలేసారని అన్నారు. 2023 సంవత్సరం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు హామీలుగానే ఉండిపోయాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ కమిటీలు సమావేశాలంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు స్వరాష్ట్ర సాధకులైన ఉద్యమకారుల పట్ల ఇంతటి నిర్లక్ష్య ధోరణి సరి కాదని అన్నారు ఇకనైనా కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మేడి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శ్రీను నాయక్

సంస్థాన్ నారాయణపురం, జూన్ 1, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కారంటోతు శ్రీను నాయక్ ను నియమిస్తూ సోమవారం మునుగోడు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కారంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అర్హనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా అనునిత్యం కృషిచేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముడుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్ కు పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, పబ్బు రాజు గౌడ్, వాకుడోత్ బుజ్జి, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, దోనూరు జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ టౌన్ ప్లానింగ్ అధికారిపై కలెక్టర్ కు పిర్యాదు

నల్లగొండ –జూన్ 1( మనం న్యూస్ ) : నల్గొండ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిపై సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో షబానా పిర్యాదు చేసారు. వివరాలలో కి వెళ్తే నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో గొల్లగూడెం రెవెన్యూ పరిధిలో రాంనగర్ సర్వే నెంబర్ 231 లో 225 గజాల ప్లాట్ కొనుగోలు చేసారు అట్టి ప్లాట్ ముందర ఉన్న 25 ఫీట్ల రోడ్డును మాజీ నాక్సలైట్ వాసం తుల్సమ్మ కబ్జా చేసుకొని సంప్ నిర్మాణం చేపట్టింది అట్టి సంప్ నిర్మాణం జనవరి ఆరో తేదీన పిర్యాదు చేయగా అప్పటి మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేయగా కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారి కు ఎంక్వరీ కు రాసారు బదిలీ పై కమిషనర్ వెళ్లగా నూతన కమిషనర్ మరల కలిసి పిర్యాదు చేయగా ఇప్పటి కమిషనర్ మరల ఎంక్వరి కు చేయమని చెప్పగా అట్టి ప్రాంతాన్ని పరిశీలించి ఇప్పటి వరకు చర్యలు తీసుకొక పోవడమే కాకుండా వల్గర్ గా సమాధానం చెప్తూ సమస్యని దాటావేస్తూ నిర్లక్ష్యం చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోని మాకు రోడ్డు కబ్జా కాకుండా కాపాడాలని బాధిత మహిళా గ్రీవెన్స్ డే లో పిర్యాదు చేసారు.



## ఘనంగా టిజిటిడి చైర్మన్ పటేల్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్, జూన్ 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన నివాసం వద్ద అనుయాయులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ పలువురు నాయకులు సేవా కార్యక్రమాలు చేపట్టి పటేల్ రమేష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



# జల్ సంచయ్ జల్ భాగీదారిలో జిల్లాకు రెండోస్థానం

### అధికారులకు అభినందనలు : కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్లగొండ – జూన్ 1 (మనశీ ప్రతినిధి) : జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం ఆయన వివిధ అంశాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా "జల్ సంచాయ్ జన్ బాగిదారి" కార్యక్రమం కింద జిల్లాలో లక్ష ,50,000 పనులు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించగా, లక్ష ఇరవై తొమ్మిది వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలలో ఇదేవిధంగా అధికారులందరూ టీం వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే ఈనెల 1 నుండి 5 వరకు " స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమ విజయవంథానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించా రు. ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా ఈ నెల 1 నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహించడం జరుగుతున్న దని, ఇందులో భాగంగా జూన్ 1న పర్యావరణంపై అవగాహన కల్పించడం , జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం ,నాలుగున విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల నిర్వహణ, ఐదున పర్యావరణ దినోత్సవం, ఆరున ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ, జూన్ 8న మౌలిక సౌకర్యాల కల్పన, 9న కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, 10న గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు, 11న జూ, వన్యప్రాణులు వన దర్శిని కార్యక్రమం, 12న వీటన్నిటిపై సమీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్లైన్ అప్డేషన్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐ ఎం ఎఫ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి . రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎఫ్ఓ ఎస్. రాజశేఖర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను, అంతేకాక సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు డిమాండ్




మేళ్లచెరువు జూన్ 1 మనం న్యూస్ : గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే సిఐటియు తరఫున పోరాటాలకు సిద్ధంగా ఉన్నట్లు సిఐటియు జిల్లా సహా కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. ఆ శాఖ పిలుపుమేరకు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, అనేక సమస్యలను ప్రస్తావిస్తూ వినతిపత్రం ఇచ్చినట్లు సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సాదు వెంకన్న, దేనికి వెంకటేశ్వర్లు, సైదులు, మోష, సైదా, ఉప్పలమ్మ, సంధ్య, భూలక్ష్మి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ఈఓకు అదనపు బాధ్యతలు



మేళ్ల చెరువు జూన్ 1 మనం న్యూస్ : మేళ్లచెరువులోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో గా ఉన్న నాగేళ్ల శంబిరెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని రేవూరు గ్రామానికి చెందిన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, మరియు మేళ్లచెరువు మండలంలోని అన్ని దేవాలయాల పరిపాలన బాధ్యతలు నిర్వహించుకునేందుకు ఉత్తర్వులు జారీ అయినట్లు శంబిరెడ్డి విలేకరులకు తెలిపారు.

## కుక్కల బెడదను నివారించాలి

### జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండె శ్రీశైలం



చౌటుప్పల్, జూన్ 1(మనం న్యూస్) : చౌటుప్పల్ మండల వ్యాప్తంగా కుక్కలు గొర్రెల మందలపై దాడిచేసి చంపేస్తున్నాయని, తక్షణమే కుక్కల బెడదను నివారించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండె శ్రీశైలం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మందోళ్లగూడెం గ్రామానికి చెందిన కాటం లింగస్వామి గొర్రెల మందపై కుక్కలు దాడిచేసి, గొర్రె పొటేళ్లను కొరికి చంపివేశాయని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కుక్కల బెడదతో జీవాలు చనిపోయి పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జీవాలు నష్టపోయిన పెంపకందారుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరారు. ఆ సంఘం మండల అధ్యక్షులు భీమనగోని బాలరాజు, గుణమోని అయిలయ్య, గజ్జి పాండు, జంగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

# బ్రహ్మణపల్లిలో ప్రోటోకాల్ వివాదం

## స్థానిక పోలీసుల అత్యుత్సాహం





బీబీనగర్: జూన్ 1 (మనం న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్న వారిపై గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళా సర్పంచ్ నిలదీయడంతో సర్పంచ్ భర్తపై ఎదురు దాడి చేసిన సంఘటన బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ వాణి- కృష్ణ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించబోయే సమయంలో పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి సర్పంచ్ ను పక్కన పెట్టి ప్రారంభోత్సవం చేయగా, స్థానిక పాలకవర్గ సభ్యులు సత్తిరెడ్డిని ప్రోటోకాల్ పాటించాలని నిలదీశారు. దీంతో స్థానిక మాజీ ఎంపీటీసీ కొలను సత్యమణి కలుగజేసుకొని సర్పంచ్ భర్తను నెట్టడంతో తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ ఘటనతో ఇరు వర్గాల మధ్యన స్వల్ప తోపులాట జరిగింది. దీంతో పోలీసు స్టేషన్ లో ఇరు పక్షాల వారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారు.

### స్థానిక పోలీసుల అత్యుత్సాహంపై డీఎస్పీకి ఫిర్యాదు

స్థానిక పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండానే ఏకపక్షంగా వ్యవహరిస్తూ, పోలీసు స్టేషన్ కు తన భర్తను పిలిపించి తనకు మద్దతుగా వచ్చిన వారిపై సీఐ ప్రభాకర్ రెడ్డి ఎదుట ఓ కానిస్టేబుల్ చేయి చేసుకోవడంపై సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు. దీంతో డీఎస్పీ దగ్గరికి వెళ్లి అధికార ఉల్లంఘనకు పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీంతో డీఎస్పీ స్పందించి సీఐ ప్రభాకర్ కు ఫోన్ చేసి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి విచారణ జరిపి చేయి చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

గ్రామంలో ప్రోటోకాల్ పాటించకుండా ఓ మహిళ సర్పంచ్ ను అవమానానికి గురి చేస్తున్నారని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి తమ పాలకవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు.






# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, జూన్ 1(మనం న్యూస్): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులకు ఘనస్వాగతం పలికారు. రాజగోపాల్‌రెడ్డి కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేశారు. రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులను పూలబొకేలు, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అమ్మానాన్నా అనాథాశ్రమంలో 600 మంది అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడిగా బోయ దేవేందర్



చౌటుప్పల్, జూన్ 1(మనం న్యూస్): కాంగ్రెస్‌పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా మండలపరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు బీర్ల అయిలయ్య చేతులమీదుగా దేవేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడారు. మండలంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా తన వంతు కృషిచేస్తానని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీర్ల అయిలయ్య, ఆడెం సంజీవరెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తాడూరి వెంకట్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెళ్లి చేసుకోవాలంటూ వివాహితకు వేధింపులు

## బైక్ మెకానిక్ కు ఏడాది జైలు



సంస్థాన్ నారాయణపురం, జూన్ 1, మనం న్యూస్: వివాహితను వేధింపులకు గురిచేసిన కేసులో ఓ యువకుడికి చౌటుప్పల్ కోర్టు ఏడాది జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించింది. ఎస్సై జగన్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చింతకింది అరుణ్ (26) అనే బైక్ మెకానిక్, అదే గ్రామానికి చెందిన ఓ వివాహితపై కన్నేశాడు. ఆమెకు సెల్ ఫోన్లో అసభ్యకరమైన మెసేజ్లు పంపుతూ వేయించడం మొదలు పెట్టాడు. అంతేకాకుండా ఆమె బయటకు వెళ్ళినప్పుడు ప్రతిసారి పదేపదే వెంటపడుతూ నన్ను పెళ్లి చేసుకొని నాతో ఉండు అంటూ తీవ్రంగా ఇబ్బంది పెట్టే వారన్నారు. భరించలేకపోయిన బాధితురాలు 2020లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు పై అప్పట్లో ఎస్సై నాగరాజు కేసు నెంబర్ 67,2020, అండర్ సెక్షన్ 354డి, ఐపిసి కింద కేసు నమోదు చేసి పలు ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు అన్నారు. ఈ నేరం రుజువు కావడంతో సుదీర్ఘ విచారణ జరిపిన చోటుపల్ జ్యుడీషియల్ న్యాయమూర్తి ఎస్ శిరీష నిందితుడు పై నేరం రుజువు కావడంతో ఒక సంవత్సరం జైలు శిక్ష, 500 రూపాయల జరిమాన విధిస్తూ సోమవారం తీర్పునిచ్చినట్లు తెలిపారు. జరిమానా చెల్లించని ఎడల అదనపు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో ప్రాసిక్యూషన్ తరపున గట్టి వాదన వినిపించిన ఏపీపీ ఖాజా నిజాముద్దీన్, కోర్టులో సాక్షులను సకాలంలో హాజరు పరిచి కీలకపాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుళ్లు జి వేణు, ఆర్ సాయి కుమార్ లను ఎస్ఐ జగన్ అభినందించారు. మహిళల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని వేధింపులకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబడక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు కృషి

## సర్పంచ్ ఎన్నెపల్లి ధనలక్ష్మీవెంకట్‌రెడ్డి



చౌటుప్పల్, జూన్ 1(మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయించేందుకు కృషిచేస్తానని సర్పంచ్ ఎన్నెపల్లి ధనలక్ష్మీవెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలపరిధిలోని ఆరేగూడెం గ్రామానికి చెందిన పిసాటి లక్ష్మీమోహన్‌రెడ్డి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ ధనలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిమ్మల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జాల మల్లేశ్‌యాదవ్, వార్డు సభ్యులు గంగనబోయిన శ్రీశైలం, పల్లె లింగస్వామి, గంగనబోయిన వెంకటేశం, అనంతుల వెంకటేశం, మారగోని రాధిక, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిసాటి నాగరాజురెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చింతలపాలెం జూన్ 1 (మనం న్యూస్) : ఈరోజు హుజూర్నగర్లో ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ లోని మండల పరిషత్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి గారితో పాటు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, ఆర్డీవో మరియు వివిధ మండల ఎమ్మార్వోలు ఆర్ఐలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దొండపాడులోని మెడిసిన్ మెట్ల లక్ష్మీకాంత, దేశాల కోటేశ్వరి, చీమల లీలా కుమారి, తిరుమలగిరి కొండమ్మ, మళ్లీ నాగమణి, దొంగల వీరబాబు, పోటు రుక్మిణి లకు కల్యాణ లక్ష్మి చెక్కులు మరియు కొంతమందికి సీఎం చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ రెడ్డి, దొండపాడు సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య, ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి, సిహెచ్ రవీంద్ర, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు .



## కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షునిగా శ్రీనివాస్‌రెడ్డి

చౌటుప్పల్, జూన్ 1(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు బీర్ల అయిలయ్య శ్రీనివాస్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తానని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్ ఆర్ కాలేజ్ నల్గొండ బ్రాంచ్ జయ కేతనం







నల్లగొండ, మనం న్యూస్, జూన్ 1 : జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి ఐఐటీ రూర్కీ ఫలితాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫలితాలలో నల్గొండ పట్టణంలోని రామగిరి ఎస్ ఆర్ కాలేజ్ బ్రాంచ్ విద్యార్థులు ఆల్ ఇండియా ఉత్తమ స్థాయి ర్యాంకులు సాధించారు. రమావత్ చంటి ఆల్ ఇండియా 398 ర్యాంక్ (266132101) , రామావత్ విజయ్ కుమార్ ఆల్ ఇండియా 1392 వ ర్యాంక్(266135454) , లావుడి రేవంత్ 2714 వ ర్యాంక్(266136438) సాధించి ఎస్ ఆర్ కాలేజ్ జిల్లాలోని అగ్రగామి గా నిలిచింది. అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులని చైర్మెన్ వరదారెడ్డి డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి జోనల్ శ్రీనివాస రెడ్డి తో పాటు ప్రిన్సిపల్స్ మనోజ రెడ్డి , రూప. , azi సతీష్ రెడ్డి బీరప్ప ఉపాధ్యాయబృందం తదితరులు అభినందించారు.



## చిలుకూరులో చిన్నారి విద్యాపీఠ్ స్కూల్ ప్రారంభం

చిలుకూరు జోన్1 (మనం న్యూస్ )చిలుకూరు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన చిన్నారి విద్యాపీఠ్ స్కూల్ను సోమవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మారుతున్నకాలానుగుణంగా విద్యనందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి నేతపై వేసిన ఫ్లెక్సీలతో చిల్లర రాజకీయం

**సమాజాన్ని తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఖబడ్దార్**

**ఈటల రాజేందర్ ప్రజా నాయకుడు**

**ప్రజల నుండి విడదీసే దమ్ము ఎవరికి లేదు**

**బీసీ సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్**



సూర్యాపేట జూన్ 01 (మనం ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు,బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు.ఈటెల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్య అని బీసీ సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ ధ్వజమెత్తారు. రాజకీయంలో అవగాహన లేని వ్యక్తులు రాత్రికి రాత్రే దొంగ చాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ ఈ చిల్లర రాజకీయ చర్యను ఖండిస్తున్నట్లు. పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కరుణాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం పాటు శాసన సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగాడని గుర్తు చేశారు. రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులే ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.త్వరలో జరగనున్న కేంద్ర ప్రభుత్వ మంత్రి వర్గ విస్తరణలో ఈటలకు స్థానం లభించబోతుందని, కావాలనే సొంత పార్టీ నేతలే ఈ చర్యను ప్రోత్సహించి ఉంటారనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర జేఏసీ చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షపతి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్ర విజయ్,జిల్లా నాయకులు పేరాల సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకం కోసం వేతనంలో కోత సరైంది కాదు

**డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఆనంద్ భాస్కర్**



పెన్ పహాడ్ జూన్ 01 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉద్యోగుల కోసం ఆరోగ్య పథకం ప్రవేశ పెట్టడం కోసం మే నెల వేతనంలో ముందస్తుగా కోత విధించడం అనైతిక చర్యని డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఆనంద్ భాస్కర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హెల్త్ స్కీం కోసం నగదు రహిత ఆసుపత్రుల జాబితా వివరాలు ప్రకటించకుండా మే నెల 31 ఆఖరి తేదీగా ప్రకటించి ఆన్లైన్లో డిడి ల ద్వారా మే నెల వేతనంలో కోత విధించడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను విస్మయానికి ఆశ్చర్యానికి మనస్థాపాన్ని గురి చేస్తుందని ఈ చర్యను డిటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు ఇలాంటి చర్యలు పాల్పడిన ఆర్థిక శాఖ అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకోవాలని అన్నారు డిడి వరకు ఉన్న అధికారాన్ని అభాష్పాలు చేయడం అభ్యంతరకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సంఘం నాయకులు బొల్లెద్దు నరేందర్, గంటపొంగు వెంకటేశ్వర్లు, గణిత, కాసిం, కృష్ణమూర్తి,సతీష్, స్నేహలత, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆకాంక్షల సాధనకై పోరు సాగిద్దాం

సూర్యాపేట జూన్ 01 (మనం ప్రతినిధి) : దశాబ్దాల పాటు కొట్లాడి బలిదానాలతో త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కొరకు అమరవీరుల ఆకాంక్షల సాధన కొరకు పోరాటాన్ని నిర్మిద్దామని తెలంగాణ ఉద్యమకారులు ప్రతిజ్ఞ పునారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక సద్దల్ చెరువు ట్యాంకు బండ్ వద్ద అమరవీరులకు స్మృతి దీపం పేరుతో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించి పలువురు ఉద్యమకారుల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మార్జున్ రమణాచారి దేవిడ్ కుమార్ మన్నూరు నాగన్న రేగట్ల లింగయ్య కరీం తశీద నాగరాజు వెంకట్ యాదవ్ పుప్పాల వీరన్న కిరణ్, రాచూరి ప్రతాప్,షేక్ ఉమర్ బచ్చలకూరి గోపి జవ్వాధి సతీష్, యాకయ్య, సైదులు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా రైతాంగానికి జరిగిన ధాన్యం నష్టంపై వినతి

## నల్లగొండ పార్లమెంటు కాంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి గోలి సైదులు



నల్లగొండ -జూన్ 1( మనం న్యూస్) : నల్లగొండ జిల్లా రైతాంగానికి జరిగిన నష్టం పై నల్లగొండ పార్లమెంటు కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి గోలి సైదులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్స్యూమర్ అఫైర్స్ , ఫుడ్ అండ్ సివిల్ సప్లయస్ డిపార్ట్మెంట్ జీవో నెంబర్ 17, తేదీ: 04-10-2025 ప్రకారం ప్రతి 40 కిలోల గన్నీ బ్యాగుకు అదనంగా ఎక్కువ తూకం వేయాలని ఎక్కడా పేర్కొనలేదు. అలాగే 6.0 క్లాజ్‌లో తాలు గరిష్టంగా 3% వరకు (40 కిలోలకు సుమారు 1.2 కిలోలు) ఉండవచ్చని మాత్రమే పేర్కొనబడింది. అయితే, అనేక కొనుగోలు కేంద్రాలలో తాలు పేరుతో సుమారు 2 కిలోలు, వెట్ లాస్ పేరుతో అదనంగా కోత విధించడం వల్ల ఒక్కో గన్నీ బ్యాగుకు దాదాపు 4 కిలోల వరకు ధాన్యం రైతులు నష్టపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా హమాలీల ఖర్చులను కూడా రైతులే భరించాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో సుమారు 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిన నేపథ్యంలో, ప్రతి 40 కిలోల బ్యాగుకు అదనంగా 4 కిలోల ధాన్యం తీసుకున్నట్లయితే రైతులకు భారీ స్థాయిలో నష్టం జరిగినట్లు అర్థమవుతోంది. ఈ నష్టం విలువ కోట్ల రూపాయలలో ఉంటుందని అంచనా వేయవచ్చు. అందువల్ల, G.O.Ms.No.17, తేదీ: 04-10-2025 నిబంధనలకు విరుద్ధంగా రైతుల నుండి అదనంగా తీసుకున్న ధాన్యంపై జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం లేదా బకాయి మొత్తాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము. "రైతు చెమటకు విలువ ఇవ్వాలి. రైతు నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలి.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలి

**జోగిపేట్ ఏరియా ఆసుపత్రి, తాల్లేల్మ, నేరేడిగుంట పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి**



సంగారెడ్డి, జూన్ 01 మనం న్యూస్ ప్రతినిధి : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. సోమవారం ఆమె జోగిపేట్ ఏరియా ఆసుపత్రితో పాటు తాల్లేల్మ, నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని



వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను సన్మానం

గజ్వేల్ జూన్ 1మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించిన గణేష్ రెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకమండలి తో కలిసి నూతన కమిషనర్ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# బాధ్యతలు చేపట్టిన నూతన ఏఈఓలు



పెన్ పహాడ్, జూన్ 01 (మనం న్యూస్):మండలంలోని పెన్ పహాడ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)గా కళ్ళెం వెంకటరెడ్డి, దూపహాడ్ క్లస్టర్ ఏఈఓగా తొగరు ప్రియాంక బాధ్యతలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న పెన్ పహాడ్ క్లస్టర్ ఏఈఓ పోస్టు కళ్ళెం వెంకటరెడ్డి రాకతో పూర్తిస్థాయిలో భర్తీ అయినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే దూపహాడ్ క్లస్టర్ ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్ హుజూర్‌నగర్‌కు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈఓలు రైతులకు వ్యవసాయ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించి, ప్రభుత్వ వ్యవసాయ పథకాల అమలులో కీలక పాత్ర పోషించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.




# తారా కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

సంగారెడ్డి జూన్ 1 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాల లో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఎక్కువగా పొగాకు వాడకములో ప్రపంచ దేశాలలో భారతదేశంలో ఒకటని, యువత పొగాకు దాని పదార్థాలను ఉపయోగించి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. ధూమపానం , మద్యపానం ఆరోగ్యానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, ప్రధానంగా ధూమపానం చేసేవారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే వారికి కూడా క్యాన్సర్ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపినారు. పొగాకు ఉత్పత్తులను అమ్మిన, కొన్న నేరమని తెలిపినారు. నేటి యువత ధూమపానము, మద్యపానము బారిన పడకుండా జాగ్రత్త పడాలని ,అప్పుడే ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉండటమే కాక మానసికంగా , శారీరకంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు . ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పొగాకు వాడకానికి సంబంధించి అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి

## కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, జూన్ 01 మనం న్యూస్ ప్రతినిధి : ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.